క్లుప్తంగా

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

నరసాపురం: లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని నరసాపురం ఆర్డీఓ దాసి రాజు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించకుండా సవ్యమైన రీతిలో స్కానింగ్ సెంటర్ల నిర్వహణ సాగాలని సూచించారు. బుధవారం ఆర్డీఓ తన చాంబర్‌లో సబ్‌డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీమెంబర్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజు మాట్లాడుతూ పీసీపీఎన్‌డీటీ 1996 చట్టం ప్రకారం లింగనిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. స్కానింగ్ సెంటర్‌లపై నిరంతర నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి.ప్రసాద్, కమిటీ సభ్యులు చల్లా దానయ్యనాయుడు, డాక్టర్ జెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్కతో వర్మీ కంపోస్ట్ తయారీ

పెనుగొండ: గుర్రపు డెక్కతో వర్మీ కంపోస్ట్ తయారు చేయవచ్చని, తద్వారా సంపద సృష్టి చేయవచ్చని ఆచంట ఎంపీడీఓ బిక్కృష్ణమోహన్ అన్నారు. బుధవారం ఆచంట ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మండలంలోని బోదేలు, కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా వెలికి తీయించి ఎండిన గుర్రపు డెక్క చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగ పడే విధంగా వర్మీ కంపోస్టు ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కె.బులిసూరన్న, ఏపీఎం పెద్దిరాజు, ఏపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్.చిక్కాల శివాలయంలో ప్రత్యేక పూజలు

పాలకొల్లు సెంట్రల్: మండలంలోని శివదేవుని చిక్కాలలో ఉన్న శివదేవస్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కల్యాణం నిర్వహించారు. బుధవారం శ్రావణమాస షష్టి సందర్భంగా ఆలయ అర్చకులు ర్యాలీ సూర్యప్రకాష్ బ్రహ్మత్వంలో స్వామివారికి అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

దళిత సర్పంచ్‌కు అవమానం

పాలకొల్లు సెంట్రల్: దిగమర్రు సొసైటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్‌కు అవమానం జరిగింది. సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్‌కు సొసైటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన సమాచారం ఇచ్చినా అక్కడ స్టేజీపై ఏర్పాటు చేసిన బ్యానర్‌లో, గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యానర్లపై ఎక్కడా సర్పంచ్ ఫొటో లేకపోవడంతో కరుణాకర్ ప్రమాణ స్వీకారాన్ని బాయ్‌కాట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్న తమ పార్టీకి చెందిన సర్పంచ్ అయినా ఎందుకు రాలేదనే ఆలోచన లేకపోవడం గమనార్హం. అయితే కరుణాకర్ ఇటీవల మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. తాను దళిత సర్పంచ్‌ననే కారణంతోనే ఈ కార్యక్రమంలో తన ఫొటో ఎక్కడా లేకుండా చేశారని, అందుకే తాను ఈ కార్యక్రమాన్నికి వెళ్లకుండా బాయ్‌కాట్ చేశానని ఆయన సన్నిహితులతో చెబుతున్నారు.

మునిసిపాలిటీలో భారీస్థాయిలో అవినీతి

- కమిషనర్ ఏకపక్ష ధోరణితో ఉన్నారని కౌన్సిలర్ల ధ్వజం
- రసాభాసగా కౌన్సిల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్


కమిషనర్‌తో వాదనకు దిగుతున్న కౌన్సిలర్లు


డీసెంట్‌ను మినిట్స్ బుక్‌లో ఎంటర్ చేయలేదని ప్రశ్నిస్తున్న దృశ్యం

నరసాపురం: మునిసిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని, ప్రజా ధనాన్ని మునిసిపల్ అధికారులు ఇష్టానుసారం దోచేస్తున్నారని 5వవార్డు కౌన్సిలర్ వన్నెంరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. చైర్‌పర్సన్ పోడియం వద్ద ఆయన ఆందోళన చేసి, అధికారులతో వాగ్వివాదానికి దిగారు. నరసాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సమస్యలపై గళమెత్తారు. గత కౌన్సిల్ సమావేశంలో మార్కెట్ పాటను తక్కువ మొత్తానికి కాంట్రాక్టర్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకించి డీసెంట్ ఇస్తే కనీసం మినిట్స్ బుక్‌లో కూడా ఎంటర్ చేయలేదని, ఇదెక్కడి దారుణమని అసలు కౌన్సిలర్లు అంటే గౌరవం ఉందా? అంటూ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, మరో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కావలి రామసీత కూడా చైర్‌పర్సన్ పోడియం వద్దకు చేరుకుని కమిషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. దీంతో వాదనలు, అరుపులు, కేకకలతో సమావేశం దద్దరిల్లింది. కొన్ని రోజులుగా పట్టణంలో హోటల్స్ నుంచి చెత్త సేకరించకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్న కమిషనర్ అంజయ్య తీరును కూడా కౌన్సిలర్లు వ్యతిరేకించారు. కమిషనర్ ఏకపక్ష ధోరణి మానుకోవాలని కౌన్సిలర్లు మండిపడ్డారు.

ఆలస్యంగా సమావేశం ప్రారంభం

కౌన్సిల్ సమావేశం 11 గంటలకు ప్రారంభం ఆవాల్సి ఉండగా చైర్‌పర్సన్‌తో పాటు కమిషనర్ కూడా 12.30 గంటలకు హాల్లోకి వచ్చారు. దీనిపై వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, సభ్యులు వన్నెంరెడ్డి, బొంతు రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇష్టం వచ్చినట్టు సమావేశాలు పెటుకోండి.. మేమెందుకు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అజెండాలో రూ.5 లక్షలతో మునిసిపల్ స్థలాల్లో స్తంభాలు పాతుతామనే అంశాన్ని చేర్చడంపై వన్నెంరెడ్డి మండిపడ్డారు. అసలు మునిసిపల్ స్థలాలు ఎక్కడున్నాయో చెప్పమంటే చెప్పడంలేదని, ఇప్పుడు ఎక్కడున్నాయో తెలియని స్థలాల్లో స్తంభాలు పాతుతారా? అంటూ ప్రశ్నించారు. మునిసిపాలిటీలో చాలా వర్కులు ఇలా చేయని పనులు చేసినట్టు బిల్లులు చేసుకుని ప్రజాధనం దోచుకుంటున్నారని అన్నారు. చైర్‌పర్సన్ పోడియం వద్దకు వెళ్లి వాదనకు దిగారు.

నిబంధనలు పాటించరా?

మునిసిపల్ మార్కెట్‌పాటను తక్కువ మొత్తానికి ఓ కాంట్రాక్టర్‌కు అప్పగిస్తే మునిసిపాలిటీ ఆదాయం కోల్పోతుందని పాటను రద్దు చేయాలని డీసెంట్ ఇస్తే మినిట్స్ బుక్‌లో ఎంటర్ చేయడం గానీ, కలెక్టర్‌కు డీసెంట్ విషయాన్ని తెలియజేయడంగానీ చేయలేదని వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, కావలి రామసీత ఆందోళనకు దిగారు. కచ్చితంగా డీసెంట్ విషయాన్ని మినిట్స్ బుక్‌లో ఎంటర్ చేసి నిబంధనలమేరకు ముందుకెళ్లాలని చైర్‌పర్సన్ పోడియందవద్దకు వెళ్లి కమిషనర్‌తో వాదనకు దిగారు. సభ్యులు కోటిపల్లి సురేష్, వంగా శ్రీకాంత్ కన్నా తదితరులు మద్దతు తెలిపారు. సభ్యులకు డీసెంట్ అనేది హక్కు అని ఈ విషయంలో ఎందుకు ఇలా వ్యవహరించారు? అని ప్రశ్నించారు.

హోటల్స్‌లో చెత్త తీసుకెళ్లరా?

హోటల్స్‌లో చెత్త తీసుకోమని, చెత్త డంపింగ్ కోసం వ్యాపారులే స్థలాలు కొనుక్కోవాలని కమిషనర్ వింత ఆంక్షలు పెట్టడం ఏంటి? అని కౌన్సిలర్లు షేక్ యాకూబీబీ, వన్నెంరెడ్డి శ్రీనివాస్, బొంతు రాజశేఖర్, కోటిపల్లి సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు చెల్లిస్తున్న వ్యాపారులు చెత్తను ఎక్కడ వేసుకోవాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలు ఈ మునిసిపాలిటీలోనే కమిషనర్ అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దీనికి కమిషనర్ సమాధానం ఇస్తూ పట్టణంలో చెత్తను వేయడానికి జాగా లేదని చెప్పడంతో సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో డంపింగ్‌యార్డ్ కోసం కొనుగోలు చేసిన స్థలాల్లో ఎందుకు యార్డ్ పెట్టడం లేదన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలిగానీ ఇలాంటి వింత రూల్స్ పెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులు అజెండాలో పెట్టాల్సిందే

పట్టణంలో ఒక్క చిన్నపాటి లాంటి డ్రెయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పని కూడా అజెండాలో చాలా నెలలుగా ఉండటంలేదని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక వచ్చే నెల నుంచి అజెండాలో అభివృద్ధి పని లేకుండా సమావేశం పెడితే హాజరుకామని కౌన్సిలర్లు అందరు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు.

పెనుగొండలో ఉచిత యోగా శిక్షణ

పెనుగొండ: స్థానిక లయన్స్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో పెనుగొండలో ఉచిత ధ్యాన యోగా శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. పెనుగొండలోని మునుభరీ సాయి భాగ్యశ్రీ ఎన్‌క్లేవ్‌లో బుధవారం నుంచి తొమ్మిది రోజుల పాటు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు యోగా గురువు రంజీత్‌కుమార్ తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండు గ్రూపులుగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. యోగాలో పాల్గొని జీవన శైలిని మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొమ్ముల రామకృష్ణ, గాజుల బులి పుల్లారావు, ఆసు శ్రీను, వెలగల తాతారెడ్డి, మద్దంశెట్టి శ్రీనివాసరావు, అమృతవాక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సినారెకు ఘన నివాళి

పాలకొల్లు సెంట్రల్: డాక్టర్ సి.నారాయణరెడ్డి గత 70 సంవత్సరాలుగా కవిత్వం రాస్తూనే ఉన్నారని వివిధ సాహిత్య ప్రక్రియల్లో 90 రచనలు చేశారని వక్త మామిడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో రసధుని సాహితీ సంస్థ డా.సి నారాయణరెడ్డి సాహిత్య సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సినారె కవితల గురించి వివరించారు. అనంతరం శ్రీనివాసరావును రసధుని ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రసధుని సభ్యులు కొట్టి భాస్కరరావు, యర్రంశెట్టి వెంకటరత్నం, గుండా రామకృష్ణ, కొల్లి నరసింహమూర్తి, రాజా తాతయ్య, వామనమూర్తి పాల్గొన్నారు.

కూటమి పాలనపై ప్రజల్లో విసుగు


క్యూఆర్‌కోడ్‌ను ఆవిష్కరించి వివరిస్తున్న ఇన్‌చార్జ్ గుడాల గోపి


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలో కూటమి పాలనపై ప్రజలు విసుగుపుట్టి ఉన్నారని పాలనాపరమైన వైఫల్యాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్లవలసిన బాధ్యత వైఎస్సార్ సీపీ శ్రేణులపై ఉందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పోడూరు మండలం కొమ్ము చిక్కాల గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి గుడాల గోపి మాట్లాడుతూ కూటమి పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రజలకు కూటమి మోసాలు తెలిస్తే స్థానిక సంస్థల ఎన్నికలను నియోజకవర్గంలో నిర్వహించడానికి కూడా ఇక్కడ కూటమి నాయకులు భయపడతారని పేర్కొన్నారు. ఇప్పటికే తల్లికివందనం పూర్తిగా ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని అదే ప్రచారంలో అందని తల్లులు, పిల్లల వివరాలు కూడా తెలియజేయాలన్నారు. ఇంటింటికీ వచ్చి ఇచ్చే రేషన్ వ్యాన్‌లను ఆపేసి అదేదో పెద్ద ఘనకార్యం చేసినట్లు సమర్థించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 18 ఏళ్ల దాటిన ప్రతి ఆడబిడ్డకు రూ. 1500 చొప్పున ఇస్తామని చెప్పి ఇంతవరకూ ఆ పథకం ఊసే ఎత్తడంలేదన్నారు. నిజం చెప్పడం అలవాటులేని 40 ప్లస్ ఇండస్ట్రీ చంద్రబాబుకు అబద్ధాలతోనే అతని రాజకీయ జీవితం గడిపేయడం దానిని పెద్ద గొప్పగా ప్రచారం చేసుకోవడం మన దురదృష్టమని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే విధంగా పార్టీ శ్రేణులందరూ ఒక సైనికునిలా పనిచేయాలన్నారు.

బాండ్లు చూపించి నిలదీయాలి

కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన బాండ్లను ఇప్పుడు వారికే చూపించి నిలదీయాలని గుడాల గోపి సూచించారు. మాకు రావాల్సిన ఆడబిడ్డ నిధి రూ. 1500, అలాగే నిరుద్యోగ యువత రూ. 3 వేలు అడిగి నిలదీయాలని కోరారు. సూపర్ సిక్స్‌ని సూపర్ ఫ్లాప్ చేసిన కూటమి పాలన వైఫల్యాలను ఎండగడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, యడ్ల తాతాజీ, కుమార దత్తాత్రేయ వర్మ, డీటీడీసీ బాబు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కొత్రపాటి వీరాస్వామి, గుబ్బల సత్యనారాయణ, ఉచ్చుల స్టాలిన్, పెదపాటి పెద్దిరాజు, బొడ్డు సుబ్బారావు, చిన్నసూరి, బాలాజీ వర్మ, దేవ రాజేష్, వడ్డి సంజీవ్ కుమార్, వడ్లపాటి సురేష్, తొండ శ్రీను, వడ్లపాటి ఆనంద రాజు, ఎం.ఆంజనేయులు, బల్ల చలం, దిగమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానంపై వర్క్‌షాప్

పాలకొల్లు సెంట్రల్: విశ్వంలో 2047 నాటికి భారత దేశం ముందుండేలా జాతీయ విద్యా విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తయారు చేశారని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమంలో భాగంగా జాతీయ విద్యావిధానంపై జాతీయ స్థాయిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 2020లో చేస్తే నూతన విద్యా విధానం సంస్కరణల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, కె.భద్రాచలం, అధ్యాపకులు ఎం.రామకృష్ణ, వి.యామిని పాల్గొన్నారు.

నేడు యలమంచిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

యలమంచిలి: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నందిపాటి ప్రేమాన్విత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

అంతరిక్ష సాంకేతికతపై అవగాహన

నరసాపురం రూరల్: అంతరిక్షాన్ని అన్వేషించడానికి, సమాచార ప్రసారానికి, విపత్తు నిర్వహణ తదితర అనేక రంగాల్లో అంతరిక్ష సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని ఇస్రో విజ్ఞానవేత్త డాక్టర్ వైవీఎస్ఎన్ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం నరసాపురం మండలంలోని సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో అంతరిక్ష సాంకేతికత, వ్యవస్థాపకత్వానికి అనువర్తన అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపగ్రహ సాంకేతికతకు సంబంధించిన ప్రస్తుత అనువర్తనాలు, అలాగే ఇంజినీరింగ్ విద్యార్థులు, విద్యావ్యవస్థ అంతరిక్ష రంగంలో ఎలా భాగస్వాములు కావచ్చో విశ్లేషించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, డాక్టర్ కె.కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.గోపిచంద్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. సుబ్రహ్మణ్యేశ్వరావు పాల్గొన్నారు.


ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తిని సన్మానిస్తున్న స్వర్ణాంధ్ర కళాశాల చైర్మన్

చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలి

పెనుగొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చేసిన మోసాలను రాష్ట్ర ప్రజలలో ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. బుధవారం తూర్పుపాలెం లోని వైస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి శ్రీరంగనాథరాజుఆదేశాల మేరకు ఆచంట మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఎస్సీ, బీసీ సర్పంచ్‌లపై ఎంక్వయిరీల పేరుతో బెదిరిస్తున్నారని, రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత జగన్ పరిపాలనలో అన్ని వర్గాలకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తే, ఇప్పటి కూటమి ప్రభుత్వం పార్టీలు చూసుకుంటూ అర్హులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం పైన, స్థానిక ఎమ్మెల్యే పైన తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దోచుకో, పంచుకో అన్న రీతిలనియోజకవర్గం లో అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయ కక్ష సాధింపులకు తెర లేపారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి, సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి శ్రీరాములు, నాయకులు కర్రి వేణుబాబు, ముత్యాల నాగేశ్వరరావు, ఆచంట ఉప సర్పంచ్ అద్దాల పెద్దిరాజు, కంచుస్తంభం శ్రీను, కొండేటి సురేష్, బొంతు శ్రీను, నక్కా శ్రీను, తప్పెట్ల వెంకట్రావు, మన్నె సుబ్బారావు ,పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్, కోటే శశి మధు, రావి నాగరాజు, దొమ్మేటి రాంబాబు, పోలిశెట్టి వనమరాజు, నక్క ప్రేమ్ కుమార్, మాక ఠాగూర్, చదలవాడ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజు

పార్టీ బలోపేతానికి కమిటీల ఏర్పాటు

నరసాపురం రూరల్: వైఎస్సార్ సీపీ బలోపేతానికి గ్రామ స్థాయిలో ఆ పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు ఉంగరాల రమేష్‌నాయుడు నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం చిట్టవరం గ్రామంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్టవరం గ్రామశాఖ అధ్యక్షుడిగా కోళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా పాలంకి ఉదయభాస్కర్ (చిన్న), సిర్రా సత్యనారాయణ, డొల్లా యుగంధర్, బుడితి శ్రీనివస్, కార్యదర్శులుగా కుడిపూడి విఘ్నేష్, బుంగ కృపారావు, ఈద ప్రిమ్, మద్దుల సతీష్, ఉపాధ్యక్షులుగా గోగులమండ చంద్రశేఖర్, పెరుమాళ్ల వెంకటనారాయణ, మరో ఏడుగురు సభ్యులుగా ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏలూరి చంద్రశేఖర్, రైతు విభాగం అధ్యక్షుడిగా జక్రంపూడి సత్యనారాయణ(నాని), బీసీ, ఎస్సీ, మహిళా విభాగాల అధ్యక్షులుగా ఏడుకొండలు, తణుకుల జార్జి, పిట్టా కమలకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . వీరందరినీ పార్టీజిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అభినందించారు.



చిట్టవరం నూతన గ్రామ కమిటీ సభ్యులతో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు

పంటల బీమాపై అవగాహన అవసరం

పెనుగొండ: పంటల బీమా పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని పెనుగొండ మండల ఏఓ పి.స్పందన అన్నారు. బుధవారం వెంకట్రామపురం, చెరుకువాడల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని, రైతులు ఎకరాకు రూ.210 ప్రీమియంగా చెల్లిస్తే, ఎకరాకు రూ.42 వేలు వరకూ బీమా పొందవచ్చని రైతులకు వివరించారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: మండలంలోని పెనుమంత్ర బ్రాహ్మణ చెరువు గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి బి.దేవి స్వరూప ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించారు. బీమా చేయించుకోవాలనుకునే వారు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.


వెంకట్రామపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నోటు పుస్తకాల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: అద్దేపల్లి గంగరాజు ధర్మసత్రం ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు ఉచిత భోజన వసతి కూడా కల్పిస్తున్నామని సత్రం ఫౌండర్ అద్దేపల్లి మోహన్‌దాస్ అన్నారు. బుధవారం స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.